"మున్సిపల్ ఎన్నికల్లో" పోటీ చేస్తున్న అభ్యర్థులకు శుభవార్త
మేము అన్ని రకాల పాటలను పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం రెడీ చేసి ఇస్తాము
పాట రాయడం మరియు క్రియేట్ చేసి ఇవ్వడము మా వంతు.
డీజే, ఫోక్, సినిమా అన్ని రకాల పాటలు చేయబడును.
Phone number +918688339954

ఈకాలం
THE HONEST TELUGU DAILY

"మున్సిపల్ ఎన్నికల్లో" పోటీ చేస్తున్న అభ్యర్థులకు శుభవార్త
మేము అన్ని రకాల పాటలను పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం రెడీ చేసి ఇస్తాము
పాట రాయడం మరియు క్రియేట్ చేసి ఇవ్వడము మా వంతు.
డీజే, ఫోక్, సినిమా అన్ని రకాల పాటలు చేయబడును.
Phone number +918688339954



# సీతక్కకు "బోరంచు" స్వాగతం!



ఈకాలం, ఆదిలాబాద్ : కేస్లాపూర్ నాగోబా దర్శనానికి మంగళవారం సాయంత్రం వచ్చిన రాష్ట్ర మంత్రి దనసరి సీతక్కకు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి స్వాగతం పలికారు. గుడిహత్నూర్ జాతీయ రహదారి దగ్గర కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్తో కలిసి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆసిఫుల్లా ఖాన్, గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీలా, గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు కరుణాకర్, ఇచ్చోడ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# స్వయంఉపాధిని సద్వినియోగం చేసుకోవాలి

ఈకాలం, ఆదిలాబాద్ : పీఎంఈజీపీ ద్వారా స్వయం ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద నార్నూర్ మండలం మాలేపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 'మోడల్ కామన్ సర్వీస్ సెంటర్' ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, డిజిటల్ ఇండియా సహకారంతో ఈ యూనిట్ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (భీంపూర్ శాఖ) సహకారంతో, స్థానిక లబ్దిదారు రేఖ రూ. 4.20 లక్షల వ్యయంతో ఈ కేంద్రాన్ని నెలకొల్పగా, దీనికి ప్రభుత్వం నుండి రూ. 1.50 లక్షల సబ్సిడీ లభించిందని తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు,టిజిబి రీజినల్ మేనేజర్ గెర్మోజి నాయక్, ఎల్డిఎం ఉత్పల్ కుమార్, సీఎస్ సీ జిల్లా మేనేజర్ రాహుల్, సర్పంచ్ ప్రియాంక, ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డుభద్రత అత్యవసరం!

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు**



ఈకాలం, ఆదిలాబాద్ : ఇంటి నుంచి వాహనాలపై బయటకి వచ్చి మళ్లీ సురక్షితంగా ఇంటికి చేరుకునేందుకు ప్రతి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏఆర్ హెడ్ క్వార్టర్లో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎస్పీ అఖిల్ మహాజన్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, అదనపు కలెక్టర్ శ్యామల దేవితో కలిసి జిల్లా జడ్జీ ముఖ్య అతిథిగాహాజరయ్యారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజ్యలక్ష్మి, ఏఎస్పీ మౌనిక, డీఎఫ్ఏ ప్రశాంత్ బాజిరావ్ పాటిల్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఆర్ఎలు, ఆర్ఎస్సైలు, సీఐలు పాల్గొన్నారు.





# రోడ్డు భద్రత అవగాహన సదస్సులో.. సీఓసీ ప్రతినిధులు!

ఈకాలం, ఆదిలాబాద్: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ట్రేడ్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి పగిడి దరింపజేశారు. సీఓసీ అధ్యక్షుడు దినేష్ మాటోలియా, ప్రధాన కార్యదర్శులు మనోహర్ కుపాట్, తానాజీ నిక్కమ్, కోశాధికారి సంతోష్ అగర్వాల్, సందీప్ భగడియ, సతీష్ మిట్టల్, పొద్వాల్ తదితరులు పాల్గొన్నారు.